ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 22-02-2026 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సదస్సులో మన దేశం వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని అద్భుతంగా ఆవిష్కరించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. వార్షిక పరీక్షల కోసం విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ తమ లక్ష్యాలను సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

3. రాబోయే రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

4. రాష్ట్రంలో నగరాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

**PM MANN KI BAAT**

న్యూఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సదస్సులో మన దేశం వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని అద్భుతంగా ఆవిష్కరించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ

అన్నారు. ఈరోజు మన్ కీ బాత్ 131వ సంచికలో ఆయన దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఇప్పటి వరకు జరిగిన అతిపెద్ద ఏఐ శిఖరాగ్ర సదస్సు ఇదేనని ఆయన అన్నారు, ఈ సమ్మిట్ ముఖ్యంగా యువతను ఎంతగానో ఆకట్టుకుందని సమీప భవిష్యత్తులో కృత్రిమ మేధకు మన దేశం కేంద్ర బిందువు అవుతుందని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**బైట్ ... గ్లోబల్ ఏ ఐ సమ్మిట్**

దేశంలో ఎంతో మంది విద్యార్థులకు ఇది వార్షిక పరీక్షల  తరుణమని విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ తమ లక్ష్యాలను సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పరీక్షా పే చర్చ కార్యక్రమం ద్వారా ఎంతో మంది విద్యార్థులను కలుసుకునే అవకాశం తనకు లభించిందని అయన అన్నారు. ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పరీక్షకు సిద్దం కావాలని, విద్యార్థుల విలువ వారి మార్కుల ఆధారంగా కాక, వారి కృషి, పట్టుదల పరంగా పరిగణిస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

**బైట్ ... ప్రధానమంత్రి –  ఎగ్జామ్స్**

దేశంలోని వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గిరాకీ ఉందని, భారతీయ రైతులు అంతర్జాతీయ విపణిలో తాము పండించిన ఉత్పత్తులతో పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు. ముఖ్యంగా కర్ణాటక నుంచి వివిధ రకాల పంటల ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతులు కావడాన్ని ఆయన ఈరోజు మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానంగా ప్రస్తావించారు.

**బైట్ ... ప్రధానమంత్రి - పంటల ఎగుమతులు**

దేశంలో సైబర్ నేరాల పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్నో చర్యలు ద్వారా డిజిటల్ మోసాలపై ప్రజలలో అవగాహన ఏర్పడిందని ఆయన అన్నారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో అమాయకులు సైబర్ మోసగాళ్ల చేతుల్లో చిక్కుకోవడం ఎంతా బాధాకరమని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.

**బైట్ ... ప్రధానమంత్రి – డిజిటల్ అరెస్ట్**

బానిస మనస్థత్వం నుంచి విముక్తి పొందటమే మన ఆత్మగౌరవానికి సంకేతమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. బానిసత్వ చిహ్నాలను వదిలి భారతీయ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను ఆవిష్కరించే అంశాలకు ప్రధాన్యత ఇవ్వడం శుభపరిణామంగా ఆయన ప్రస్తావించారు.

**బైట్ … ప్రధానమంత్రి – రాజాజీ**

రైతులు కేవలం అన్నదాతలు మాత్రమే కాకుండా భూమి పుత్రులుగా వర్ధిల్లుతున్నారని ఇది మనందరికి ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. మట్టి నుంచి బంగారాన్ని ఎలా వెలికితీయాలనే మార్మిక విద్య రైతులకు మాత్రమే తెలుసని ఆయన పేర్కొన్నారు. సంప్రదాయాన్ని, సాంకేతికతను సమ్మిళితం చేస్తూ… భారతీయ రైతులు అద్భుతాలను ఆవిష్కరిస్తున్నారని ఈరోజు మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంశించారు.

**బైట్ … ప్రధానమంత్రి – ఒడిస్సా హిరోధ్ పటేల్**

ముస్లీం సోదరులకు రంజాన్ మాస పవిత్ర శుభాకాంక్షలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. అలాగే, వ్యక్తుల మనోభావాలకు ప్రతీకగా ప్రకృతిలో జరిగే మార్పులకు సంకేతంగా రంగుల పండగైన హోళిని ఆయన అభివర్ణించారు. పండగలు, పర్వదినాల సందర్భంలో స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలనే, వోకల్ ఫర్ లోకల్ అనే నినాదాన్ని సర్వదా గుర్తుంచుకోవాలని ఆయన దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.

**బైట్ … ప్రధానమంత్రి – వోకల్ ఫర్ లోకల్**

క్రీడలు ప్రపంచాన్ని ఏకం చేస్తాయని, క్రీడలకు, క్రీడాకారులకు సరిహద్దులనేవే ఉండవని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రస్తుతం టి20 వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో వివిధ దేశాల క్రికెట్ జట్లలో భారతీయ సంతతికి చెందిన క్రీడాకారులు ఉండడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

**బైట్ … ప్రధానమంత్రి – క్రీడలు**

**NSD**

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనలను తెలియజేశారు.

**BYTES**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారమవుతుంది.

**<u>రేవంత్ రెడ్డి – దేవాదుల ప్రాజెక్ట్</u>**

గత ప్రభుత్వం సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసుంటే రాష్ట్రానికి ఎంతో మేలు జరిగేదని, రాబోయే రెండు సంవత్సరాల్లో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

డెస్క్

**<u>ఖమ్మం – పొంగులేటి</u>**

రాష్ట్రంలో నగరాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

పిటిసీ, ఖమ్మం